మనం
కడప | అన్నమయ్య

## ఘనంగా యోగాంధ్ర-2026



మైదుకూరు, జూన్ 21, మనం న్యూస్:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో ఆదివారం యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వై. రంగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక యోగాసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వై. రంగస్వామి మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మైదుకూరు ప్రజలను ఆయన అభినందించారు. అనంతరం యోగా శిక్షకుడు కృష్ణారెడ్డి పలు యోగాసనాలు, ప్రాణాయామ విధానాలను పాల్గొన్న వారికి ప్రదర్శించి వివరించారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**





రాజంపేట మనం న్యూస్ జూన్ 21 యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం నాడు రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యోగంధ్ర కార్యక్రమానికి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ప్రశాంతత జీవన సాధ్యమవుతుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆనందంగా ఉండాలని, అంతేకాకుండా యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు/ పార్టీ ముఖ్య నాయకులు/మున్సిపల్ సిబ్బంది/ మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలపై పర్యవేక్షణ కరువాయే

చిట్వేలి జూన్ 21 మనంన్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలతో క్వాలిఫైడ్ టీచర్లు విద్యా బోధన గావిస్తూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో ప్రోటీన్లు కూడిన ఆహారం ఉచిత పాఠ్యపుస్తకాలు బట్టలు ప్రభుత్వం కల్పిస్తూ ఉంటే ప్రైవేటు పాఠశాలల మాట వింటుంటేనే మధ్య తరగతి మరియు దిగువ తరగతి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఫీజుల విషయం రోజురోజుకు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని పాఠ్యపుస్తకాలు బట్టలు వారి పాఠశాలలోనే నుంచే వ్యాపారం చేస్తున్నారని ఇది నిజంగా మంచి పద్ధతి కాదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు కొన్ని పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్కడ నడుస్తున్నాయని ల్యాబ్ సౌకర్యం అందుబాటులో లేదని అలాగే లైబ్రరీ సదుపాయం కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి కానీ ప్రైవేటు పాఠశాలలో అవి లేకపోవడంతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అందించడం లేదు అన్న స్థాయిలో ప్రజలు చర్చించుకుంటున్నారు ముఖ్యంగా విద్యార్థుల మానసిక వికాసం కోసం మరియు కచ్చితంగా ప్రతి పాఠశాలకు ప్లే గ్రౌండ్ ఉండాలి కానీ ప్రైవేటు పాఠశాలలో కొన్నింటికి విద్యార్థులకు ఆ టలు ఆడుకోవడానికి ఆటస్థలం కూడా సరిగా లేదన్న విమర్శలు కూడా ప్రజల నుంచి వస్తున్నాయి ఏది ఏమైనాప్పటికీ మండల విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న అపవాదు కూడా ఉంది ప్రభుత్వము నుండిపరిమిషన్ లేకపోయినా కొన్ని పాఠశాలలో ఎల్కేజీ ,యూకేజీ నర్సరీ లాంటి కోర్సులో కు ప్రభుత్వము నుండి అనుమతి లేకపోయినా విద్యార్థులను చేర్చుకుంటున్నారని నిజంగా ప్రభుత్వ నిబంధనలను కఠినంగా అమలు చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉంటుంది ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి రేపు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు అని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.


## శ్రీ మత్ కన్యకా పరమేశ్వరిదేవి మహాకుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానం



రాజంపేట జూన్ 21(మనంన్యూస్): కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని రాజంపేట పట్టణంలో శ్రీఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు స్థానిక అమ్మవారిశాలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ మత్ కన్యకా పరమేశ్వరిదేవి మహాకుంభాభిషేక మహోత్సవం సందర్భంగా, మహోత్సవ కమిటీ సభ్యులు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజుని జనసేనపార్టీ కార్యాలయం యల్లటూరుభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అంద జేసి కార్యక్రమానికి హాజరుకావలసిం దిగా ఆహ్వానించారు. ఈ సందర్భం గా మహోత్సవాన్ని ఘనంగా నిర్వ హించేందుకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు చేస్తున్న కృషిని యల్లటూరు శ్రీనివాసరాజు అభినందిస్తూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాజంపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంథె నాగసత్యనారాయణ గుప్త, కార్యదర్శి పత్తి నాగరాజు గుప్త, ఉపాధ్యక్షులు దోర్నాల వెంకటేష్, అలాగే పెంజూరు నరసింహులు,నాగరాజ శర్మ, తలిశెట్టి రమేష్, మంచుకంటి రవికుమార్, పబ్బతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శవ రాజకీయాలను ప్రజలు క్షమించరు




### జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ

రాజంపేట జూన్ 21(మనం న్యూస్) : శవ రాజకీయాలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆయన అనుచరులపై రాజంపేట జనసేన పార్లమెంటు సమన్వయకర్త అత్తికారి కృష్ణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం రాజంపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. అయితే రాజకీయ లబ్ధి కోసం కొందరు నేతలు అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ప్రజల మనోభావాలతో ఆడుకుంటూ శవ రాజకీయాలకు పాల్పడటం బాధ్యతారాహిత్యమని, అలాంటి చర్యలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతూ నంబర్ వన్ ర్యాంక్ సాధించడం రాష్ట్రానికి గర్వకారణమని అత్తికారి కృష్ణ అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండకు చెందిన ఓ చిన్నారి చిరకాల కోరికను తీర్చేందుకు స్వయంగా వెళ్లి పవన్ కళ్యాణ్ తన దాతృత్వాన్ని, మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఇలాంటి మంచి మనసున్న నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం రాజకీయ హీనత్వానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన తీర్పు ఇస్తారని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత గీతాంజలి రమణ, కొరముట్ల హరి, టైల్స్ నరసింహ, జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి

## సమస్యలను పరిష్కరించాలి ఖాళీలు భర్తీ చేయాలి :చంద్రశేఖర్ రెడ్డి



రైల్వే కోడూరు, జూన్ 21, మనం న్యూస్ : ఏఐటీయూసీ కి అనుబంధంగా ఉన్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రైల్వే కోడూరు నియోజకవర్గ సమావేశం రత్నమ్మ అధ్యక్షతన రైల్వేకోడూరు కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ ,గంగాధరశీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలు వేతనాలు పెంచాలని గత పది సంవత్సరాల కాలంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తున్న అధికారులు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నాయి తప్ప అమలు చేయడం లేదని ఇచ్చిన హామీలను సైతం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను సైతం జీవోల రూపంలో ఇచ్చి అమలు పరచడం లేదని వారు అన్నారు. ఆశా వర్కర్లుకిస్తున్న పదివేల రూపాయల వేతనం వారు తిరగడం కోసం హాస్పిటల్ కి పి హెచ్ సి లకు వెళ్లి రావడానికి సరిపోతుందని పిహెచ్సి లకు గ్రామాలలో తిరిగి సర్వేలు నిర్వహించటానికి ట్రాన్స్పోర్ట్ లకే అయిపోతుందని మరి కుటుంబానికి ఏ రకంగా అండగా ఉంటామని ఆశా వర్కర్లు వాపోతున్నారని వారు అన్నారు. ఆశా వర్కర్లు చేయవలసిన పనులే కాకుండా అదనపు పనులు కూడా ఆశా వర్కర్ల దగ్గర చేయిస్తున్నారని రాత్రి షిఫ్టుల్లో డ్యూటీలు చేయాలని టెస్టులు చేయాలని సర్వేలు చేయాలని గళ్ళ పరీక్షలు ఎత్తుకొని రావాలని బి పీలు చూడాలని టెంపరేచర్ చూడాలని రకరకాల పనులతో ఆశలను ఇబ్బంది పెడుతున్నానని ఇది సరైనది కాదని పనులు చెప్పే అధికారులు జీతాలు పెంచమని ఎందుకు చెప్పటం లేదు అని వారు అన్నారు. రానున్న కాలంలో ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అనుబంధంగా గల ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని అందులో ఆశాలు పెద్ద ఎత్తున కదలి రావాలి అని అన్ని పీ హెచ్ సి ల లో జరుగుతున్న ఆశాలపై అదనపు పనులు ఇతర పనులు చేయించరాదని అలా చేయించిన ఎడల డి ఎం హెచ్ ఓ దృష్టికి తీసుకు వెళ్తానని డిఎంహెచ్వో గారు వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన ఆశా వర్కర్లు చార్ట్ ప్రకారం మాత్రమే మేము పనులు నిర్వహిస్తామని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలకు చిత్తశుద్ధితో జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చిన్నయ్య, జయరాం, రాజశేఖర్ ,కృష్ణ ,చైతన్య మరియు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రత్నమ్మ ,చంద్రమ్మ, వజ్రమ్మ, రెజియా, కుమారి ,విజయ, ధనలక్ష్మి, రత్నమ్మ ,సరిత, సుబ్బలక్ష్మి ,శివకుమారి, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బావికాడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా యోగాంధ్ర : ఎంపీడీవో





పుల్లంపేటజూన్ 21మనం న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లంపేట మండలం లోని బావికాడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిఒచారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ ఎంఈఓ చక్రధర్ రాజు మాజీ టిడిపి మండల అధ్యక్షుడు అరే సుధాకర్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మన శరీరం, మనసు, ఆలోచనలను సమతుల్యం చేసే సమగ్ర జీవన విధానమని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగు తున్న ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం పొందేందుకు యోగా అత్యుత్తమ మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయాన్ని యోగాభ్యాసానికి కేటాయిస్తే ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పనితీరు పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చని ఆమె సూచించారు.

ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయసు నుంచే యోగాను అలవాటు చేసుకుంటే మానసిక వికాసం, క్రమశిక్షణ, ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడతాయని వివరించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించేందుకు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి. యోగాతో వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కూడా సాధ్యమవుతుంది” అని ఎంపీడీవో జయశ్రీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు యోగా ఆసనా లను అభ్యసిస్తూ యోగా ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. యోగాభ్యాసం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు, ఉప ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఓ శ్రీనివాసులు, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, గ్రామ పెద్దలు గాంధీ నాయుడు, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ



చిట్వేలు జూన్ 21 మనం న్యూస్ ప్రతినిధి: తిరుపతి జిల్లా చిట్వేలీ లోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గారాజు ఆధ్వర్యంలో ఎన్సీసీ అధికారి మరియు యోగా మాస్టర్ ట్రైనర్ పసుపుల రాజశేఖర్ సమన్వయంతో జరిగింది. యోగా మాస్టర్ ట్రైనర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలు, ప్రాణాయామం పిడి ఈశ్వర్ రాజు, ఎన్సిసి క్యాడెట్లులచే ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం “ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగ” అని ఇతివృత్తంతో జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గారాజు మాట్లాడుతూ యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి అని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరయ్య మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి, నేటి ఒత్తిడితో కూడిన జీవితంలో యోగా మనకు మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను అందిస్తుందని తెలిపారు.

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థినులచే ప్రదర్శించిన క్లాప్ యోగా నృత్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసులు, పిడిఓ రమణయ్య, ఎంఈఓ లు, ఖాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య, వివిధ మండల స్థాయి అధికారులు, రమాదేవి, నాగలక్షుమ్మ, కె.ఎల్.లత, వెంకటేష్, రఫీ మొదలగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎన్సీసీ క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలను అభ్యసించారు.

# యోగాతోనే మానసిక ప్రశాంతత : ఎంపీడివో విజయారావు



పెనగలూరు(జూన్ 21),మనంన్యూస్:యోగాతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని ఎంపీడివో విజయారావు, ఎంఈవో గిరివరదయ్య, ఈవోపీఆర్డీ శ్రీకాంత్, ఆర్ ఐ రామ్మోహన్, ఏపీఎం నిరంజన్ కుమార్ తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పెనగలూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. పెనగలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, వెలుగు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల ఆసనాలతో యోగా నిర్వహించారు. ప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించి చెప్పారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కళాచంద్ర, టీచర్ లు రాఘవ రెడ్డి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత యువకుడి ఆత్మహత్యపై ఆందోళన

మైదుకూరు, జూన్ 21, మనం న్యూస్:మైదుకూరు టౌన్ స్థానిక ఎ.పి.ఎం.ఆర్.పి.యస్. రాష్ట్ర కార్యదర్శి మైదుకూరు నియోజకవర్గం మిద్దె వెంకటరమణ మాట్లాడుతూ దళిత యువకుడి ఆత్మహత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఎ.పి.ఎం.ఆర్.పి.యస్. రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరావు మాదిగ కుమారుడు క్రాంతికుమార్‌ను క్రిష్టలంక పోలీస్ స్టేషన్ సి.ఐ నాగరాజు వేధింపులకు గురిచేయడం వల్ల అతను ఆత్మహత్య చేసుకుని చనిపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. గతంలో క్రాంతికుమార్‌పై కొన్ని కేసులు ఉండటంతో రౌడీ షీటర్ అని ముద్రవేసి, కొన్ని నెలలుగా చిత్రహింసలు, భయభ్రాంతులకు గురిచేయడం వల్ల అతను గుళికల మందు తాగి చనిపోయినట్లు తెలిపారు.క్రాంతికుమార్ తన మరణానికి కారణం సి.ఐ నాగరాజు అని సోషల్ మీడియా ద్వారా సెల్ఫీ వీడియోలో వెల్లడించిన విషయాన్ని మిద్దె వెంకటరమణ ప్రస్తావించారు. “చట్టాన్ని కాపాడే పోలీసు వ్యవస్థే చట్టాన్ని నిర్వీర్యం చేసి మనుషుల ప్రాణాలు తీసే వ్యవస్థగా మారింది” అని ఆయన విమర్శించారు.గత 30 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడైన పేరుపోగు వెంకటేశ్వరావు మాదిగకు ఈ పోలీసు వ్యవస్థ చేసిన తప్పిదం వల్ల కన్నకొడుకును కోల్పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, క్రాంతికుమార్ ఆత్మహత్య వెనుక ఉన్నటువంటి సి.ఐ నాగరాజును, మిగతా అధికారులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితమ్మ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు కూడా పేరుపోగు కుటుంబాన్ని పరామర్శించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవన పంటలు కు దరఖాస్తు అవకాశం

చిట్వేలి జూన్ 21 మనం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని పేదలపాలిటీ కల్పతరువు అన్నపూర్ణగా ప్రసిద్ధి పొందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రైతులకు కూడా ఒక వరము లాంటిదని చెప్పవచ్చు రైతులకు ముఖ్యంగా ఐదు ఎకరాల లోపు చిన్న కార్ రైతులకు ఉపాధి హామీ పథకంలో అన్ని రకాల ప్రయోజనం కలిగించే అంశాలు ఉన్నాయి వాటిని రైతులు వినియోగించుకోవాలి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా మామిడి, నిమ్మ ,జామ, సపోటా, టెంకాయ చెట్లు, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్ ,సీతాఫలము, చింత దానిమ్మ ,ఆపిల్ వంటి పంటలకు ప్రభుత్వం ద్వారా భారీ సబ్సిడీ అందించడం జరుగుతుందని రైతులు దానిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు అలాగే ఆయిల్ ఫామ్, పామ్ ఆయిల్ మునగ లాంటి పంటలకు కూడా అవకాశం ఉందని అలాగే పూలు కు సంబంధించి రోజా, జాస్మిన్, మల్లెపూలు లాంటి అన్ని రకాల ఉద్యానవన పంటలకు ఉపాధి హామీ ద్వారా రైతులు ప్రయోజనం పొందవచ్చని దానిని వినియోగించుకోవాలని ఆయన కోరారు ఒక రైతుకి కచ్చితంగా ఆ పథకం ద్వారా ప్రయోజనం పొందాలి అంటే కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, పట్టాదారు పాసుపుస్తకం, వన్ బి ,పాన్ కార్డ్ ,అకౌంట్ జిరాక్స్ అన్ని రకాల పత్రాలతో మీ సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ను కలవాల్సిందిగా ఆయన కోరారు అలాగే డైరెక్ట్ గా ఉపాధి హామీ కార్యాలయానికి వచ్చినా కూడా తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్ని రకాల సమాచారాన్ని మీకు ఇస్తూ మీ దగ్గర సంబంధిత పత్రాలు స్వీకరించడం కూడా జరుగుతుందని ఆయన తెలియజేయడం జరిగింది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2026 నిర్వహణ



మైదుకూరు,జూన్ 21, మనంన్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని “ఆరోగ్య ఆంధ్రప్రదేశ్” లక్ష్యంతో మైదుకూరులో యోగాంధ్ర–2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి షేక్ బాబాజాన్ ఆధ్వర్యంలో నంద్యాల రోడ్డు బైపాస్‌లోని కోర్టు ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్లు నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కోనేటి శ్రీను, బాల వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు యోగా ఆసనాలు నిర్వహించి, యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. “యోగమే ఆరోగ్యానికి మార్గం – యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం” అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## మైదుకూరులో ఘనంగా యోగాంధ్ర-2026




మైదుకూరు, జూన్ 21, మనం న్యూస్:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన “ఆరోగ్య ఆంధ్రప్రదేశ్” కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో ఆదివారం యోగాంధ్ర–2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వై. రంగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక యోగాసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా కమిషనర్ వై. రంగస్వామి మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మైదుకూరు ప్రజలను ఆయన అభినందించారు.అనంతరం యోగా శిక్షకుడు కృష్ణారెడ్డి పలు యోగాసనాలు, ప్రాణాయామ విధానాలను పాల్గొన్న వారికి ప్రదర్శించి వివరించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు